ఐనా మల్లారెడ్డికి మాజీ డిప్యూటీ సిఎం నివాళులు

ఐనా మల్లారెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న దామోదర్ రాజనర్సింహ

మునిపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త: మండలంలోని మల్లికార్జున్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి ఐనా మల్లారెడ్డి స్వర్గస్తులు కావడంతో ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా ఘన నివాళులు అర్పించారు. మల్లారెడ్డి మృతి చెందినట్లు తెలుసుకున్న దామోదర్ రాజనర్సింహ గ్రామానికి చేరుకుని మల్లిరెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. సాయం త్రం గ్రామంలో జరిగిన అంతక్రియల్లో దామోదర్ రాజనర్సింహా పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

బిఆర్ఎస్‌లో చేరిన నాగన్‌పల్లి నాయకులు


పార్టీలోకి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి, ఆగస్టు 7,ప్రభాతవార్త: మండలంలోని నాగన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి నాయ కులు సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయా పార్టీల నాయకులకు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి స్వా గతించారు. తమ ప్రాంతంలో కొనసా గుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరినట్లు జి సాయిలు, జి రవి, అనిల్, అఖిల్, శ్రీకాంత్, దేవ్ రాజ్, సంగీత, అంబవ్వ, లక్ష్మి, ముత్తమ్మ, విద్యావతి, ఇందమ్మలు పేర్కొన్నారు. కార్య క్రమంలో సిర్గాపూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవరావు పాటిల్, నారాయణఖేడ్ మండల ఎంపిపి తనయుడు రమేష్ చౌహాన్, మద్వార్ తండా సర్పంచ్ రాజు,డిఎన్‌టి తండా సర్పంచ్ రవీం దర్, యువ నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు సూచన

మెదక్ అర్బన్, ఆగస్టు7 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి 45 వినతులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారులు ఉపాధి, పింఛన్లు, దళిత బంధు, రెండు పడక గదుల ఇళ్ల మంజూరు తదితర సమస్యలను జిల్లా కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో పద్మశ్రీలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వాటిని సంబంధిత శాఖలకు సిఫారసు చేశారు. పరష్కరించబడని ఫిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అ ధికారులు పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

చేనేత రంగానికి పూర్వ వైభవం తేవాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్ అర్బన్, ఆగస్టు7 ప్రభాతవార్త: చేనేత రంగానికి పూర్వ వైభవం తేవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వ ర్లు అన్నారు. సోమవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని స్థానిక పురపాలక సంఘ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు మాట్లాడుతూ వారానికి రెండు రోజులు అధికా రులు చేనేత వస్త్రాలను ధరించాలని సూచించారు. పాఠ శాల స్థాయిలో విద్యార్థులకు చేనేత వస్త్రాలు ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిం చాలన్నారు. తెలంగాణలో ఏనేతకు ఘనమైన చరిత్ర ఉం దని, చేనేత రంగంపై ఆధారపడే వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని అన్నారు. చేనేత కార్మికులు పోటీతత్వం అలవర్చుకోవాలని అన్నారు. కొత్త నైపుణ్యం అలవర్చుకొని వస్త్రాలు తయారు చేయాలన్నారు. అగ్గిపెట్టెలో పెట్టే చీరను నేయడం చేనేత కార్మికుల గొప్పతనం అన్నారు. ప్రజలు నూలు వస్త్రాలు ధరించడం వల్ల ఆరోగ్యం, ఆనందం, చల్లదనం లభిస్తాయని అన్నారు. అంతకుముందు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రమానికి డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐసీఐసీఐ బ్యాంక్ వద్ద నుండి చేనేత ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ జానకిరా మ్‌సాగర్, చేనేత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రంగనాయకసాగర్ కట్టపై నడుస్తూ చెత్త ఏరివేసిన మున్సిపల్ పాలకవర్గం

అభినందించిన మంత్రి హరీష్‌రావు

రంగనాయకసాగర్ కట్టపై నడుస్తూ చెత్త ఏరివేస్తున్న మున్సిపల్ పాలకవర్గం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు అదేశాల మేరకు సిద్దిపేట మున్సిపల్ పాలక వర్గం గత కొద్ది రోజుల నుంచి చేపట్టిన నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమంలో భాగంగా సోమవారం రంగనాయకసాగర్ రిజర్వాయర్ కట్టపై నడుస్తూ చెత్తను ఏరివేశారు. సిద్దిపేటలో అదివారం నిర్వహించిన హాఫ్ మారథాన్ రన్ కార్యక్రమాన్ని పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానం నుంచి రంగనాయకసాగర్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రన్నర్లకు టిఫిన్స్, స్నాక్స్, ఐస్ క్రీమ్ అందించారు. దీంతో రంగనాయకసాగర్ కట్ట పరిసరాల ప్రాంతాల్లో పడేసిన ప్లాస్టిక్ వస్తువులు, చెత్తను ఏరివేశారు. రంగనాయకసాగర్ కట్టపై మున్సిపల్ పాలకవర్గం చెత్త ఏరివేత కార్యక్రమం చేపట్టడంతో మంత్రి తన్నీరు హరీష్‌రావు అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ పట్టణ మున్సిపల్‌లో చేపట్టిన నడుస్తూ చెత్త ఏరివేత కార్ యక్రమాన్ని ప్రతి నిత్యం ఒక వార్డులో చేపట్టడం జరుగుతుందన్నారు.నడు స్తూ చెత్త ఏరివేత కార్యక్రమంలో భాగంగా ప్రజలకు చెత్త సేక రణపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా ఎంపికైన కరస్‌గుత్తి విద్యార్థికి అభినందనలు

నాగల్‌గిద్ద, ఆగస్టు 7, ప్రభాతవార్త: మండలంలోని కరస్‌గుత్తి గ్రామానికి చెందిన రాథోడ్ వినోద్ ఎస్ఐగా ఎంపిక కావడం పట్ల కరస్‌గుత్తి పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ అభినందించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి, 206-18లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన రాథోడ్ వినోద్ సబ్ ఇన్స్‌పెక్టర్ కొరకు పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావడంతో పాటు ఎస్ఐగా ఎంపిక కావడం అభినందనీయమని ప్రిన్సిపాల్ కొనియాడారు. రాథోడ్ వినోద్‌ను ప్రతి విద్యార్థి ఆదర్శం గా తీసుకుని ఉన్నతులుగా ఎదుగాల్సిన అవసరం ఉందని ప్రిన్సి పాల్ రమేష్ సూచించారు.

సంగారెడ్డిలో తెర పైకి బీసీ నినాదం

ఖేడ్‌లో దూసుకుపోతున్న విగ్రం శ్రీనివాస్‌గౌడ్

ట్రస్టు పేరుతో సేవా కార్యక్రమాలు

సంగారెడ్డిలో చింతాకు చుక్కెదురు తప్పదా

పటాన్‌చెరులో నీలం మధుకు కలిసొచ్చేనా

సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు7 ప్రభాతవార్త: ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్ది నియోజకవర్గాల్లోని ఆశావాహుల సంఖ్య ఎక్కువవుతోంది. ముఖ్యంగా అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఇద్దరు కంటే ఎక్కువ మంది ఆశావాహులు పుట్టుకొస్తున్నారు. దీనికి తోడు ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా బీసీల జనాభా, ఓటర్ల శాతం ఎక్కువగా ఉందని, ప్రతి పార్టీలోనూ బీసీలకు తగినన్ని సీట్లు కేటాయించాలన్న డిమాండ్ పెరుగుతుంది. పార్టీలతో సంబంధం లేకుండా బహిరంగంగానూ, అంతర్గతంగానూ బీసీ నేతలు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో సంగారెడ్డి జిల్లాలో 5 నియోజకవర్గాలు ఉండగా జహీరాబాద్, ఆందోల్ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాలుగా ఉన్నాయి. సంగారెడ్డి, పటాన్‌చెరు, నారాయణఖేడ్ నియోజకవర్గాలు జనరల్‌కు కేటాయించబడ్డాయి. దీంతో బీసీ నినాదం ఎత్తుకున్న నేతలు మూడు నియోజకవర్గాల్లోనూ టిక్కెట్ తమకు దక్కుతుందంటూ ముమ్మర నియోజకవర్గ పర్యటనలు చేస్తున్నారు.


దివ్యాంగులకు ట్రైసైకిళ్లను అందజేస్తున్న నీలం మధు (ఫైల్)

ఖేడ్‌లో దూసుకుపోతున్న విగ్రం శ్రీనివాస్‌గౌడ్

ఉమ్మడి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోటగా ఉండేది. దివంగత నేత కిష్టారెడ్డి మరణా నంతరం జరిగిన ఉప ఎన్నికలు, సాధారణ ఎన్నికల్లోనూ సత్తా చాటి బీఆర్ఎస్ పార్టీ కంచుకోటగా ఏర్పర్చుకుంది. ఈ స్థానం నుంచి భూపాల్‌రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మంచి గుర్తింపు పొందారు. అయితే బీసీలకు సముచిత స్థానం కల్పించాలని, బీసీ కోటాలో తనకు టిక్కెట్ ఇవ్వాలని కోరుతూ దివంగత నేత విగ్రం రామాగౌడ్ తనయుడు విగ్రం శ్రీనివాస్‌గౌడ్ నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. తన తండ్రి పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి అనాథలుగా ఉన్న వారికి నిత్యావసర సరుకులు, అంత్యక్రియలకు ఆర్థిక సహాయం, పేదింటి ఆడపిల్లలకు పుస్తె మెట్టెలు, బడి ఈడు పిల్లలకు ట్యూషన్ కార్యక్రమాలు, దేవాయాల అభివృద్ధికి విరాళాలు అందజేస్తూ వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. గత రెండు పర్యయాలు భూపాల్‌రెడ్డికి అవకాశం కల్పించిన పార్టీ బీసీ కోటాలో ఈ సారి తనకే అవకాశం కల్పిస్తుందన్న ధీమాలో ఉన్నారు. అటు ద్వితీయ శ్రేణి నేతలతో పాటు యువతలోనూ మంచి గుర్తింపును సంపాదిస్తూ తన వంతు కృషిని చేస్తున్నారు. అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపనుందో చూడాల్సి ఉంది.

విగ్రం శ్రీనివాస్‌గౌడ్, నీలం మధు, చింతా ప్రభాకర్

సంగారెడ్డిలో చింతాకు చుక్కెదురు తప్పదా..

సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. అంతకు ముందు బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన చింతా ప్రభాకర్ ఒక సారి గెలుపొందగా, మరోసారి పరాజయం పాలయ్యారు. అయినప్పటికీ పార్టీ అధికారంలో ఉండటంతో నియోజకవర్గంలో అన్ని తానై కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో ఉంటున్నారు. ఈ ఎన్నికల్లోనూ పార్టీ తనకే టిక్కెట్ కేటాయిస్తుందన్న ధీమాలో ఉన్నప్పటికీ ప్రస్తుత నెలకొన్న పరిస్థితులు ఆయనకు చెక్ పెట్టేలా ఉన్నాయని పార్టీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చింతాకు టిక్కెట్ కేటాయించడం కష్టమేనని, అందులో భాగంగానే పార్టీ జిల్లా అధ్యక్ష పదవితో పాటు చేనేత సహకార సంస్థ చైర్మన్‌గానూ అవకాశం కల్పించినట్లు తెలుస్తుంది. ఇదంతా ఒక రకమైన ప్రచారం ఉన్నప్పటికీ ఇటీవల ప్రస్తుత ఎమ్మెల్యే జగ్గారెడ్డి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు వస్తున్న వార్తలు మరింత బలపరుస్తున్నాయి. జగ్గారెడ్డి బీఆర్ఎస్‌లోకి చేరితే పార్టీ ఆయనకే టిక్కెట్ కేటాయిస్తుందని తెలుస్తుంది.

పటాన్‌చెరులో నీలం మధుకు కలిసొచ్చేనా..

జిల్లాలో మరో జనరల్ స్థానమైన పటాన్‌చెరు నియోజకవర్గంలోనూ బీసీ కోటాలో టిక్కెట్‌ను ఆశిస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన గూడెం మహిపాల్‌రెడ్డి హాట్రిక్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇదే సమయంలో నియోజకవర్గానికి చెందిన నీలం మధు ముదిరాజ్ బీసీ కోటాతో పాటు కేటీఆర్, కేసీఆర్‌ల ఆశీస్సులు తనకు ఉన్నాయని, టిక్కెట్ తనకే వస్తుందని గత కొన్ని నెలలుగా నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎన్ఎంఆర్ పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి ఆడపిల్ల పుట్టిన వారికి, అంత్యక్రియలకు, పెళ్లిళ్లకు, ఆలయాలకు, యువజన, కుల సంఘాలకు ఆర్థిక సహాయాలు అందిస్తూ నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. బీసీ బిడ్డను ఆశీర్వదించాలంటూ గ్రామాల్లో పర్యటిస్తున్నారు. కానీ ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్‌చెరు వచ్చిన సందర్భంగా మహిపాల్‌రెడ్డిని మళ్లీ దీవించాలని అనడంతో కొన్ని సందేహాలు తలెత్తుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ తనకే సీటు లభిస్తుందంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో బీసీ నేతలు టిక్కెట్ ఆశిస్తున్నప్పటికీ జగ్గారెడ్డి చేరితో చింతాకు, ముఖ్యమంత్రి హామీతో నీలం మధుకు చుక్కెదురవుతున్నప్పటికీ తన స్థానం మాత్రం పదిలం అంటూ జిల్లాలో బీసీ కోటాలో తనకే అవకాశం దక్కుతుందని విగ్రం శ్రీనివాస్‌గౌడ్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

వృద్ధులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసిన విగ్రం శ్రీనివాస్‌గౌడ్ (ఫైల్)

గద్దర్ మృతి తెలంగాణ సమాజానికి తీరనిలోటు

సంతాప సభలో పలువురు వక్తలు

అల్లాదుర్గం, ఆగస్టు 7, ప్రభాతవార్త: మండల కేంద్రమైన అల్లాదుర్గంలో ప్రముఖ గాయకుడు గద్దర్ అలియాస్ గుమ్మడి విట్టల్‌రావుకు బహుజన నాయకుల ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో పుర ప్రధాన విధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ ఈ ర్యాలీలో గద్దర్ అమర్‌హై అంటూ నినాదాలు చేస్తూ బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగించారు. బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాయుద్ధ నౌకగా ప్రసిద్ధి చెందిన గద్దర్ మృతి అత్యంత బాధాకరమని ఆయన లేనిలోటు తెలంగాణ సమాజానికి ఎప్పటికి తీరని లోటన్నారు. గద్దర్‌తన జీవితాంతం తెలంగాణ కొరకు తపన పడ్డారన్నారు. తెలంగాణలో బడుగు బలహీన వర్గాలను జాగృతం చేస్తూ ఆటపాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ వారిలో పోరాట స్ఫూర్తిని రగిల్చారని అన్నారు. గద్దర్‌పాటల మహా వృక్షం నెలకొరిగిందన్నారు. ప్రజా ఉద్యమాల చరిత్రలో ఒక శకం ముగిసిందన్నారు.గద్దర్ నిలువెత్తు ఉద్యమ పాట గద్దర్ అంటే పాటల భూకంపం అని పలువురు ప్రసంగించారు. కోట్లాది మందిని పాటలతో ఉర్రుత్తలుగించిన ఆ కంఠం మూగ బోయిందని అన్నారు. గతంలో అల్లాదుర్గం ఉమ్మడి మండలంలోని పలుగ్రామాలలో పలు కార్యక్రమాలలో పాల్గొని ఆటపాటలతో ప్రజలను చైతన్య పరిచిన ఈ ప్రజాగాయకుడు ఈ మండలానికి సుపరిచితుడే అని అన్నారు. ఈ సంతాప సభలో వక్తలు ఎస్పి ప్రవీణ్‌రెడ్డి, నక్క సూర్యకుమార్, సర్పంచ్ అంజియాద్, ఎంపిటిసి దశరథ్, నాయకులు బలరాం శేషారెడ్డి, మోహన్ రాథోడ్, పి నర్సింలు, ఉపాధ్యాయులు ధనుంజయతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకుల పాల్గొన్నారు.

అల్లాదుర్గంలో గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు


బాధ్యతలు స్వీకరిస్తున్న ఏడుపాయల పాలక కమిటి బాధ్యులు

ఏడుపాయల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

రెండో మారు కమిటి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బాలగౌడ్

పాపన్నపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బాలగౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఆలయ కమిటి నూతన కార్యవర్గాన్ని దేవాదాయ శాఖ ప్రకటించింది. ఆలయ కమిటి చైర్మన్‌గా రెండో మారు బాలాగౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలాగౌడ్ మాట్లాడుతూ మొదటి దఫా చైర్మన్‌గా భక్తులు అనుకున్నంత అభివృద్ధిని పూర్తి చేయలేకపోయానని, రెండో ధఫా అవకాశం వచ్చినందున పనులన్నీ పూర్తి చేయించి భక్తుల మన్ననలు అందుకుంటానన్నారు. ఏడు పాయల్లో సత్రాలు కొరత తీవ్రంగా ఉందని, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిల దృష్టికి తతీసుకుపోయి సత్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు.

అమ్మవారి సన్నిదిలో 14 మంది ప్రమాణ స్వీకారం

ఏడుపాయల దూర్గ భవాని మాత ఆలయ నూతన కమిటి బాధ్యులు 14 మంది అమ్మవారి సమక్షంలో, దేవాదాయ శాఖ ఇన్స్ పెక్టర్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. కమిటి చైర్మన్‌గా బాలాగౌడ్, ఎక్స్ అఫీషియో సభ్యులుగా సీనియర్ పూజా శంకర శర్మతో పాటు బుసనెల్లి మాణెమ్మ, సిద్ది రాములు, ఉప్పరి వెంకటేశం, దొడ్లి మనోహర్, పోతుగంటి రఘువీర్, మరమళ్ల నాగభూషణం, మోహన్‌రావు, నాయికోటి కోయిలు, ఉప్పరి పెంటయ్య, రాగి చక్రపాణి, యాదగౌడ్, బాగారెడ్డి, కాశమోళ్ల శ్రీనివాస్ రావులు బాధ్యతలు స్వీకరించారు.

పట్టణ కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న రాపిడ్ యాక్షన్ ఫోర్స్

హుస్నాబాద్‌లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్‌మార్చ్

హుస్నాబాద్,ఆగస్టు7,ప్రభాతవార్త : శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండడంతో పాటు సమస్యలు తలెత్తినప్పుడు,మత ఘర్షనలు జరిగినప్పుడు వాటిని అదుపు చేసి ప్రజలకు రక్షణగా తాము ఉన్నామని గుర్తు చేస్తూ సోమవారం రోజున సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎసిపి సతీష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ప్రాంతానికి చేరుకోవాలనే ఉద్దేశంతో ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులను గురించి రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌కు అవగాహన కలిగి ఉండేందుకే ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు.జిల్లాలో ఎలాంటి సమస్య ఎదురైనా పోలీస్ శాఖకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సహకారాలు అందించడంతో పాటు బందోబస్తు నిర్వహిస్తూ ప్రజలకు బరోసా ఇవ్వడమే ఈ సంస్థ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటి కమాండెంట్ నరేష్‌కుమార్,హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్,ఎస్ఐ తోట మహేష్,తాండ్ర వివేక్,తిరుపతితో పాటు ఆర్ఎఎఫ్ ఇన్స్‌పెక్టర్లు డిఎస్ మస్కర్,వి.ఎ రావు,దుబ్బాక సర్కిల్ పోలీస్ సిబ్బందితో పాటు 98 మంది అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అక్కన్నపేటలో... అక్కన్నపేట మండలంలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున విద్యార్థులకు హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్,అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్‌లు విద్యార్థులు,మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశాల మేరకు మహిళలు,విద్యార్థులకు ఉన్న చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్,షీటీమ్ ఏఎస్ఐ మల్లేశంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

10న మెదక్‌లో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

-బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఆగస్టు7 ప్రభాతవార్త: మెదక్ పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో సోమవారం జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన మెదక్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సాయి బాలాజీ గార్డెన్ నుండి రాందాస్ చౌరస్తా వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రావడం జరుగుతుందన్నారు. దేశంలో మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 4 కోట్ల ఇండ్లు కట్టిస్తే తెలంగాణలో తొమ్మిది సంవత్సరాలైనా కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టివ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కేసీఆర్ మాత్రం తనకోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పది ఎకరాల్లో ఇల్లు కట్టుకున్నారని, ప్రతి నియోజకవర్గంలో క్యాంపు ఆఫీసులు కట్టుకున్నారన్నారు. పార్టీ భవనాల కోసం బీఆర్ఎస్‌కు 11 ఎకరాలు, కాంగ్రెస్‌కు 10 ఎకరాలు కేటాయించారని, పేదలకు ఇండ్లు కట్టాలంటే మాత్రం స్థలం లేదా అని ప్రశ్నించారు. ఇళ్లు లేని నిరుపేదల కోసం ఎన్ని ఇండ్లు కట్టినా ఆర్థిక సహాయం అందించడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధంగా ఉంటే కేసీఆర్ ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణలో పేదలకు ఇండ్లు కట్టకుండా ఆలస్యం చేస్తుందన్నారు. తెలంగాణ మార్పు రావాల్సిన అవసరం ఉందని, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందే వరకు బీజేపీ పోరాటం ఆగదన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి, తాళ్లపల్లి రాజశేఖర్, పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నల్లాల విజయ్‌కుమార్, బానప్పగారి సుధా కర్‌రెడ్డి, నందారెడ్డి, బైండ్ల సత్యనారాయణ, చోళ రామ్‌చరణ్, మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్‌లు ఎక్కలదేవి మధు, వాల్దాస్ మల్లేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండ వీణ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల అత్యవసర సేవలు బంద్ చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 33వ రోజుకూ చేరుకుంది. జిల్లా కేంద్రంలోని బీజేఆర్ చౌరస్త

చిన్నారులకు అన్నప్రాసన చేయిస్తున్న దృశ్యం

గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన

కొల్చారం, ఆగస్టు 7 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొంగోడ్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలన్నారు. ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని, వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. పుట్టిన రోజు నుండి ఆరు నెలలు నిండే వరకు తల్లి పాలు మాత్రమే తాగించాలన్నారు. తల్లిపాలలో త్వరగా జీర్ణమయ్యే లక్షణం ఉంటుందన్నారు. అలాగే గర్భిణీలకు సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మంజుల సత్యనారాయణగౌడ్, జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎజాజ్ సుల్తానా, ప్రాథమిక ఉపాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ మంజుల, ఆశా వర్కర్ లలిత, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

కొల్చారంలో...

గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

కొల్చారం, ఆగస్టు 7 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మూడవ సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీనర్సమ్మ, అంగన్వాడీ టీచర్లు మేఘమాల, మంజుల, నీరజ, స్వరూప, ఆయాలు వర్ణిక, ప్రమీల, స్వప్న, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

గర్భిణీలకు సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

వెల్దుర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అంగన్‌వాడీలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి, సర్పంచి భాగ్యమ్మ, డాక్టర్ రజిని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మీ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిపాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీల ద్వారా పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించాలి

చిన్నారులకు టీకాలు వేస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: 5 సంవత్సరాలలోపు చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించాలని మండల వైద్యాధకారి వికాష్ అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలోని బుగుడాలగల్లి పీహెచ్‌సీ సబ్ సెంటర్‌లో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో చిన్నారులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు చిన్నారులకు మిషన్ ఇంద్ర ధనస్సు ద్వారా టీకాలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వేదశ్రీ, పీహెచ్‌సీ సిబ్బంది సాయిలు, యాదయ్య, ఏఎన్ఎం కమల తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పూర్వ విద్యార్థులు

మెదక్ అర్బన్, ఆగస్టు 7 ప్రభాతవార్త: మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పదో తరగతి 1982-83 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా 40 సంవత్సరాల నాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. విద్యార్థి దశలో చేసిన చిలిపి చేష్టలు, కలిసిమెలిసి ఆడిపాడిన గతాన్ని గుర్తు చేసుకున్నారు. కష్ట సుఖాలను ఒకరికొకరు పంచుకున్నారు. త్వరలో కుటుంబ సభ్యులతో సమ్మేళనం నిర్వహించుకొని చదువు నేర్పిన గురువులను సన్మానించాలని తీర్మానించుకున్నారు. సమావేశంలో తొడుపునూరి సతీష్, శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్, సిద్ధిరాములు, కామాటి కృష్ణ, వెంకటేశం, రాంచంద్రారెడ్డి, వినోద్, బూర్ల శ్రీనివాస్, కృష్ణాగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, రామ్మోహన్, మహేష్, కాశీనాథ్, రవీందర్, శ్రీధర్‌రెడ్డి, వీర్‌కుమార్, భాస్కర్, రాజశేఖర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుర్ర రాజేందర్

హుస్నాబాద్, ఆగస్టు 7,ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హుస్నాబాద్‌కు చెందిన బుర్ర రాజేందర్ ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన ట్రస్మా జిల్లా కమిటీ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ఎలక్షన్ అధికారిగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు సోమేశ్వర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి కుంటరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేటలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కొల్చారంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

వెల్దుర్తిలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి సమాజానికి తీరని లోటు

పెద్దశంకరంపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతి చెందడం పట్ల సోమవారం పెద్దశంకరంపేటలో అంబేద్కర్‌చౌక్ వద్ద ఆయన చిత్రపటానికి ఎంపీపీ జంగం శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గద్దర్ ఆకస్మిక మృతి తెలంగాణ సమాజానికి తీరనిలోటని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచి అలుగుల సత్యనారాయణ, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, పున్నయ్య, దళిత సంఘాల నాయకులు నాందేడ్ దుర్గయ్య, లక్ష్మణ్, బేతయ్య, శంకరయ్య, సాయిలు, తుకారం, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో...

కొల్చారం, ఆగస్టు 7 ప్రభాతవార్త: మండల కేంద్రంలో సోమవారం ప్రజా గాయకుడు గద్దర్ ఆత్మకు శాంతి చేకూరాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి చెందడం దళిత, బహుజనులకు తీరని లోటన్నారు. విప్లవ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి అనేక ఆటుపోట్లు ఎదుర్కున్న గొప్ప విప్లవయోధుడు గద్దర్ అని కొనియాడారు. ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గొషికే యోహాన్ మాట్లాడుతూ గద్దర్ మృతి ప్రజలను తీవ్ర దుఃఖంలో ముంచేసిందన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు పుర్ర మహేష్, చిన్నగారి మురభత్, కిష్టయ్య, ఏసు, మలయల్య, రమేష్, బాలరాజు, భిక్షపతి, శ్రీకాంత్ కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...

కొల్చారం, ఆగస్టు 7 ప్రభాతవార్త: ప్రజా గాయకుడు, యుద్ధనౌక గద్దర్ మృతి చెందడంతో కొల్చారంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బంగారిపల్లి దుర్గయ్య ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ప్రజా గాయకుడు, యుద్ధనౌక గద్దర్ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల అధ్యక్షులు శేఖులు, మండల కార్యదర్శి నవీన్, శాఖయ్య, యాదయ్య, భూమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాసాయిపేటలో...

వెల్దుర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త: మండల కేంద్రమైన మాసాయిపేటలో ప్రజా గాయకుడు, యుద్ధనౌక గద్దర్ మృతి పట్ల సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మాసాయిపేట సర్పంచి మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచి నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి మాదిగ, నర్సింలు, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్‌లతోపాటు పలువురు పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గద్దర్ స్వస్థలం తూప్రాన్ అయినప్పటికీ మాసాయిపేటలో విద్యను అభ్యసించారని గుర్తు చేసుకున్నారు. గద్దర్ ప్రజల కోసం తన గళం విప్పి వారికి అర్థమయ్యే రీతిలో ఆటపాటలతో ప్రజల్లో చైతన్యం కల్పించారన్నారు. ఆయన మృతి తీరని లోటని అన్నారు.

రామాయంపేటలో...

రామాయంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: పట్టణంలో దళిత సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో మెదక్ అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాగాయకుడు గద్దర్ చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ఆట,పాటలకు చిరునామ గద్దర్ అని, జనం కోసం భూజాన గొంగిడి కప్పుకొని గజ్జె కట్టుకొని చిందేసి ప్రజల మనోధైర్యాన్ని అందించిన గద్దర్ గొంతుక నేడు మూగబోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గద్దర్ ఆకాల మరణం తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటని, ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతి ఎంతో బాధించిందన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాలు, ఎమ్మార్పిఎస్ నాయకులు పాతూరి రాజు, మల్యాల కిషన్, శాంతి కుమార్, లద్ద నర్సింలు, బీసీ నాయకులు గంగాధర్, మల్లేశం, పోచమ్మల అశ్విని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అక్బర్‌పేట-భూంపల్లి చౌరస్తాలో...

మిరుదొడ్డి, ఆగస్టు 7, ప్రభాతవార్త : ప్రజాయుద్ధనౌక గద్దర్ మృతి తెలంగాణ సమాజానికి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు అక్కపల్లి బాలనర్సాగౌడ్, ఉపాధ్యక్షుడు అశోక్ అన్నారు. సోమవారం అక్బర్‌పేట-భూంపల్లి చౌరస్తాలో తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం వద్ద గద్దర్ చిత్ర పటానికి పార్టీశ్రేణులతో కలిసి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటపాటలతో ఎన్నో ప్రజా ఉద్యమాలను చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో నాయకులు గజబీంకర్ రాజు, షేర్‌పల్లి స్వామి, కోనుపురం బాలుచందు, దేగల రమ, సుభాష్, బోయిన యాదగిరి పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో జెండాను ఆవిష్కరిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

చిన్నశంకరంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం చిన్నశంకరంపేట పట్టణంలో మండల పద్మశాలి సంఘం జెండాను ఆవిష్కరించి మార్కండేయ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అంతకు ముందు చిన్నశంకరంపేట ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు నారాయణగౌడ్‌నే సన్మానించారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్,నాయకులు కిష్టయ్య, యాదగిరి, ప్రభాకర్, శ్రీహరి, సిద్దిరాములు, శ్రీనివాస్, శంకరయ్య,చిప్ప కృష్ణ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లిలో...

కౌడిపల్లిలో శ్రీభక్త మార్కండేయ మహర్షి చేనేత పద్మశాలి జెండాను ఆవిష్కరించిన పద్మశాలి సంఘ సభ్యులు

కౌడిపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త: సోమవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కౌడిపల్లి బస్టాండ్ సమీపంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ మహర్షి, చేనేత పద్మశాలి జెండావిష్కరణ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పిస్కే నర్సింలు, నాయకులు డాక్టర్ పురుషోత్తం మాట్లాడుతూ దేశ సామాజిక ఆర్థికాభివృద్ధికి చేనేత పరిశ్రమ ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2015 జూలైలో ప్రతి ఏట ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిందన్నారు. నాటి నుండి నేటివరకు పద్మశాలీలు జాతీయ చేనేత దినోత్సవాని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా యూత్ అధ్యక్షుడు సంబారపు తిరుమల్లేశ్, నాయకులు పద్మదుర్గయ్య, పోల జనార్ధన్, మంత్రి ఆంజనేయులు, ఆర్ఎంపిలు రవి, శ్రీనివాస్, భీమేశ్, పోల పురుషోత్తం, పోల శేఖర్, పోల నవీన్, బాబా శేఖర్, ఆదిత్య రంగేష్, సతీష్ తదితరలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు దుస్తుల పంపిణీ

నర్సాపూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో టిపిసిసి నేత ఆంజనేయులుగౌడ్ పాల్గొని వైష్ణవీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు దుస్తులను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డిచేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిదంగా అంగన్‌వాడీ కేంద్రానికి ఆంజనేయులుగౌడ్ కలర్స్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ రెడ్డిపల్లి గ్రామంలో కాళేశ్వరం, త్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని కోరారు. కాగా కొందరు భూస్వాములు తమ భూములు కాపాడుకోవడానికి త్రిబుల్ రోడ్డు సర్వేను మార్చివేశారని ఎమ్మెల్యే దృష్టికితీసుకొచ్చారు. అదేవిధంగా నాలుగు లైన్ల జాతీయ రోడ్డుపై ప్రతి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు వైద్యం కోసం 24 గంటలు పిహెచ్‌సి ఆసుపత్రిని ఉంచాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి త్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరుకు కృపి చేస్తానన్నారు. అంతేగాక పిహెచ్‌సి ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకంటామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలోమండల ఉప సర్పంచ్ లభోరం అధ్యక్షులు ,రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్‌గౌడ్, మండల బిసి సెల్ జనరల్ సెక్రటరీ మహేశ్‌గౌడ్, నాయిని చంద్ర శేఖర్ తతదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి పిల్లలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మహిళా కమిషన్ చైర్‌పర్సన్,టిపిసిసి ఆంజనేయులుగౌడ్ తదితరులు

సమయ పాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

-జిల్లా అదనపు కలెక్టర్‌కు ఏఐవైఎఫ్ ఫిర్యాదు

హుస్నాబాద్, ఆగస్టు 7,ప్రభాతవార్త : రెవెన్యూ డివిజనల్ కార్యాలయంతో పాటు తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సమయ పాలన పాటించడం లేదని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సోమవారం ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జనగాం రాజ్‌కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమయ పాలన పాటించక పోవడం వల్ల సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

పసి పిల్లలకు ముర్రుపాలు పట్టించాలి: సిడిపివొ

ఒకటో వార్డులో తల్లిపాల వారోత్సవాల దృశ్యం

హుస్నాబాద్, ఆగస్టు 7,ప్రభాతవార్త : పుట్టిన పసిపిల్లలకు ముర్రుపాలను పట్టించాలని సిడిపివొ జయశ్రీ తెలిపారు. సోమవారం అక్కన్నపేట మండలంలోని కేశనాయక్‌తండా అంగన్‌వాడీ కేంద్రం 2లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భవతులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తల్లి పాలలో బిడ్డ ఎదుగుదలకు కావాల్సిన పోషకాలు ముర్రుపాలలోనే అధికంగా ఉంటాయన్నారు. కాన్పు అయిన గంట నుండి నాలుగు రోజుల వరకు ఇచ్చే పాలనే ముర్రు పాలంటారన్నారు. బిడ్డకు కావాల్సిన తొలి పోశక రక్షణ ఈ పాలలోనే ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో ఐసిటిఎస్ సూపర్‌వైజర్ రేణుక,టీచర్లు సరోజన,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను గుర్తించాలి....



భూంపల్లి ఎస్ఐ భూవనేశ్వరావును సన్మానిస్తున్న దృశ్యం

దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), ఆగస్టు 7, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని చేనేత కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు తాళ్ళ రాజు కొరారు. జాతియ చేనేత దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో చేనేత కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే భూంపల్లి ఎస్ఐ భూవనేశ్వరావును చేనేత కార్మికులు మర్యాదాపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అక్బర్‌పేట భూంపల్లి మండల అధ్యక్షుడు తాళ్ళ రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులను గుర్తించి చేనేతబంధు అందించి అదుకోవాలన్నారు. చేనేత కార్మికులు రాజన్న సిరిసిల్లా జిల్లా తర్వత రెండో స్థానంలో దుబ్బాక నియోజకవర్గం ఉంటుందన్ని సిరిసిల్లా తరాహలో దుబ్బాకలో కూడా టెక్స్‌టైల్ ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యాక్రంలో అధ్యక్షుడు తాళ్ళ రాజు, ఉపాధ్యక్షుడు నరేందర్, కార్యవర్గ సభ్యులు సత్తయ్య, బాలారాజు, స్వామి, శ్రీను, వెంకటేశం, కర్ణాకర్, సాయి, వివిధ గ్రామాల అధ్యక్షులు తాళ్ళ ఎల్లయ్య, నారాయణ, జయరాములు నర్సింలు, కిషన్, ఆంజనేయులు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీలు చెడిపోయిన వ్యక్తికి ఆర్థిక సహాయం

సిద్దిపేట రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త : నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామానికి చెందిన గరిపల్లి బాలలింగం రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వైశ్య నాయకుల సహకారంతో రూ.30 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్ మాట్లాడుతూ జిల్లాలో పేద ఆర్యవైశ్యులతో పాటు ఇతరులకు వివిధ రకాల సేవ కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కాసం నవీన్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కుల,మతాలకు అతీతంగా సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు మంకాల నాగరాణి, తడక లింగమూర్తి, మాడిశెట్టి హేమలత, మార్యాల వాణి, చింత రాజేంద్రప్రసాద్, గంప కృష్ణ మూర్తి, మంకాల నవీన్‌కుమార్, వీరేశం, తడకమడ్ల రమేష్, అల్లడి శ్రీనివాస్, లింగం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం

పంచాయతీ కార్మికుల సమ్మెకు సిఐటియు మద్దతు

వెల్దుర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీ సిబ్బంది వేతనాల పెంపు కోసం జూలై 5వ తేదీ నుండి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి హామీ ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం అన్నారు. సోమవారం వెల్దుర్తి, మాసాయిపేటల్లో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గ్రామ పంచాయితీ కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. వారిపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదన్నారు. గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీల కార్మికులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొల్చారం, ఆగస్టు 7 ప్రభాతవార్త: విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా కొల్చారం మండలంలోని గ్రామాల్లో నేడు (మంగళవారం) ఉదయం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ అహమ్మద్ అలీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

కొల్చారం తహసీల్దార్‌గా మహమ్మద్ గాఫర్ మియా

కొల్చారం, ఆగస్టు 7 ప్రభాతవార్త: కొల్చారం తహసీల్దార్‌గా మహమ్మద్ గాఫర్‌మియా బదిలీపై రానున్నారు. ఆయన సిద్ధిపేట నుండి బదిలీపై వస్తున్నట్లు కొల్చారం ఇన్‌చార్జి తహశీల్దార్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు.

నాటిన ప్రతి మొక్కని సంరక్షించాలి

మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్, ఆగస్టు 7,ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతోపాటు సంరక్షించాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని 6,7వ వార్డులలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 9వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెట్ల పంపిణీ చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తీసుకున్న మొక్కలను నాటడంతోపాటు సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్‌లు పున్న లావణ్యసది, చిత్తారి పద్మ రవీందర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్,వార్డు ఆఫీసర్ సృజన్ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి

హుస్నాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త : రెగ్యులర్‌గా చదవలేనివారు, మానేసిన ప్రతి ఒక్కరు ఓపెన్‌స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓపెన్ స్కూల్ ఇంటర్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లకు సంబందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్‌లోని బాలుర పాఠశాలలో ఓపెన్ టెన్త్,ఇంటర్ స్టడీ సెంటర్ ఉందని ఈ సెంటర్‌ను చదువు మానేసిన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9441475952నంబర్‌కు సంప్రదించాలన్నారు. బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండారి మనీల,మండల నోడల్ ఆఫీసర్ శంకర్

రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బెజ్జంకి, ఆగస్టు 7, ప్రభాతవార్త : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 30 రోజులకు చేరింది. నెల రోజుల నుంచి సమ్మె చేస్తున్నా సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రంలో రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ సరైన జీతం, ఉద్యోగ భద్రత లేకుండా ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నామని తెలిపారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి తమజీవితాల్లో వెలుగునింపాలని కోరుతున్నామన్నారు.

ఈవిఎంలపై అవగాహన సదస్సు

ఈవిఎంలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బెజ్జంకి, ఆగస్టు 7, ప్రభాతవార్త : ఈవీఎం యంత్రాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రేగులపల్లి గ్రామ సర్పంచ్ జెల్ల ఎల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో రేగుల పల్లి గ్రామంలో గ్రామస్థులకు ఈవీఎంలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ పార్థసారధి ఓటర్లకు నమునా ఓటింగ్ యంత్రం(ఈవీఎం)పై కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్‌లు పనిచేసే విధానంపై అవగాహన కల్పించారు.స్వయంగా ఓటువేసి అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు డెమో ఈవీఎంలు ఏర్పాటు చేశామని అవకాశాన్ని ప్రజలు, ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి దుంబాల రాజమహేందర్‌రెడ్డి, రెవెన్యూ, అంగన్‌వాడీ, సిబ్బంది పోలీసు కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెండో ఎఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

డిఎం అండ్ హెచ్ఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

రెండో ఎఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె సోమవారంతో 3వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా కలెక్టరేట్ ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిఎం అండ్ హెచ్ఓకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ సమ్మె చేస్తున్న రెండో ఎఎన్ఎంలకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. రెండో ఎఎన్ఎంలుగా 15 ఏళ్ల నుంచి పనిచేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కరోనా కష్టకాలంలోనూ రెండో ఎఎన్ఎంలు ఎంతో కష్టపడ్డారని తెలిపారు. రెండో ఎఎన్ఎంలను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని లేనట్లయితే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసి నాయకులు, రెండో ఎఎన్ఎంలు రంగారెడ్డి, హమీద, ధనలక్ష్మీ,స్వప్న, బాలమణి,సరిత, వనజ, బాబామ్మ, బాలనర్సవ్వ, జన్సీలక్ష్మీ, నాగలక్ష్మీ, భాగ్యలక్ష్మీ, ఇందిరా, భారతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

యువత బాగా చదువుకుని ఉన్నతస్థానాలకు ఎదగాలి

సన్మానం చేస్తున్న దృశ్యం

కొమురవెల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త : ఎస్ఐ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన చందును స్ఫూర్తిగా తీసుకొని గ్రామ యువత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని బిఆర్ఎస్ నాయకులు తలారి కిషన్ అన్నారు. మండల పరిధిలోని ముత్యాల గ్రామానికి చెందిన చుంచు చందు తల్లిదండ్రులను ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి నోటిఫికేషన్లు జారీ చేస్తుందని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో తలారి ప్రదీప్,కిషోర్, భాను, కిషన్, చందు, శ్రవణ్,సురేష్, రజనీకాంత్, దయాకర్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్టు కిట్ అందజేత

కొండపాక, ఆగస్టు 7, ప్రభాతవార్త : క్రీడల్లో నైపుణ్యం సంపాదించుకొని ఉన్నత స్థాయికి చేరుకొవాలని బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య అన్నారు. సోమవారం లకుడారంలో క్రీడ కారులకు క్రికెట్ కిట్టును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. మంచి ఆడగాళ్లుగా పేరు తెచ్చుకొవాలని సూచించారు. క్రీడ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకొని జిల్లాకు, ఉన్న ఊరికి మంచి పేరు తెవాలని కోరారు. క్రీడ కారులకు తన వంతుగా సహాయ సహకరాలను అందిస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంల ఎల వెంకట్, గట్టు అనిల్, ఎల నరేష్, కానుగుల దిలిప్, వేణు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషితో రోడ్లకు మహర్దశ : సర్పంచ్

మిరుదొడ్డి, ఆగస్టు 7, ప్రభాతవార్త : కేంద్ర నిధులు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషితో నియోజకవర్గంలోని రోడ్లకు మహర్దశ వచ్చిందని రుద్రారం సర్పంచ్ మల్లన్నగారి శాంతమ్మ, బిజెపి జిల్లా కార్యదర్శి మల్లన్న గారి బిక్షపతి అన్నారు. సోమవారం రుద్రారం గ్రామ శివారు నుంచి భూంపల్లి రోడ్డులో గల హనుమాన్ దేవాలయం వరకు రూ. కోటిన్నరతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు అలాగే హనుమాన్ దేవాలయం నుంచి భూంపల్లి వరకు మూడున్నర కోట్ల రూపాయాలతో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు సర్పంచ్ శాంతమ్మ పాలకవర్గం సభ్యులు, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహకారంతో గ్రామంలో అధ్వన్నంగా మారిన రోడ్ల మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రాల పటిష్టతకు ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

నర్సాపూర్, నర్సాపూర్ రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త:

మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలను పటిష్టవంతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకాగా జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు అశోక్‌గౌడ్, టిపిసిసి నాయకులు, ఎంపిటిసీ ఆంజనేయులుగౌడ్, జడ్‌పిటీసి బాబ్యనాయక్, సిడిపిఓ హేమాబార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మదన్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో విద్యా వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుందన్నారు. నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 5 మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రంలో గర్భిణీలకు పోషకాహారం అందిస్తుందన్నారు. అంతేగాక ప్రీ స్కూల్ వెళ్లే పిల్లలకు మంచి పుష్టికరమైన ఆహారాన్ని అందిస్తారని తెలిపారు. కాగా రెడ్డిపల్లి గ్రామంలో కాళేశ్వరం, త్రిబుల్ ఆర్ రోడ్లలో భూములు కోల్పోతున్న రైతులకు డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేయించడానికి కృషి చేస్తామన్నారు. సునీతారెడ్డి మాట్లాడుతూ గతంలో ఇంటింటికి అంగన్‌వాడి కేంద్రాల నుండి పోషకాహార పరుకులు పంపే వారని తెలిపారు. దీంతో గర్భిణీ స్త్రీలకు ఉపయోగ పడటం లేదని మోడల్ అంగన్‌వాడి కేంద్రాల ద్వార గర్భిణీలకు మంచి పోషకాహారం అందించే విధంగా ఈ కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, ఉప సర్పంచ్ ,మండల ఉప సర్పంచ్ లఫోరం మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, నాయకులు కుమ్మరి నాగేశ్, జగదీశ్వర్, అంగన్‌వాడి సూపర్ వైజర్ సరళాకుమారి, ఏఎన్ఎం నిర్మల, ఆరోగ్య సిబ్బంది. అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

మెడిసిన్‌లో సీటు సాధించిన విద్యార్థిని సన్మానిస్తున్న ఎంపిటిసి

సీటు సాధించడం గ్రామానికి గర్వకారణం

కొండపాక, ఆగస్టు 7, ప్రభాతవార్త : జిప్తి నాచారం గ్రామానికి చెందిన పబ్బోజు కృతిక భూపాల్‌లోని ఎయిమ్స్‌లో మెడిసిన్‌లో సీటు సందిచినందుకు సోమవారం అ గ్రామ ఎంపిటిసి చింతల సాయిబాబా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి కన్న తల్లిదడ్రులకు ఉన్న ఊరికి మంచి పేరు తెవాలని కోరారు. పట్టుదలతో చదువు పూర్తి చేసి పెద ప్రజలకు వైద్యం అందించి సేవ చేయాలని సూచించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ఆవును సుభాస్‌కు సిఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ॥ 60 వేల చెక్కును అందించారు. సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరంగా మారిందన్నారు. ఖరీదైన వైద్యం చేయించుకున్న వారిని ఆర్థికంగా ఎంతో అదుకుంటుందన్నారు. కార్యక్రమాల్లో సీతరాజు, రాంరెడ్డి పాల్గొన్నారు.

సామాజిక కార్యక్రమాలను విస్తృత పరుస్తాం

దుద్దెడ చైతన్య యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

కొండపాక, ఆగస్టు 7, ప్రభాతవార్త : దుద్దుడ గ్రామ చైతన్య యూత్ అసోషియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. అసోషియేషన్ అధ్యక్షుడుగా వైద్యుల నంద కుమార్, ఉపాధ్యక్షుడుగా చిలుముల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా పెద్దంకుల నాగరాజు గౌడ్, గౌరవ అధ్యక్షుడుగా తాళ్ల రాధాకృష్ణ, సలహా దారులుగా గోసె శ్రీనివాస్, బొజ్జ రాజు, సహాయకార్యదర్శులుగా జగదీశ్వర్, పెద్దంకుల శ్రీకాంత్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా సాయికిరణ్, శేఖర్, బింగి రాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వడ్లకొండ అనిల్ కుమార్, తాళ్ల రవీందర్, బొజ్జ శ్రీధర్, పబ్బోజు రవి, అజయ్, గాజులపాటి మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోషియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో, మండలంలో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్సై స్రవంతి

కోట్‌పల్లి, ఆగస్టు 7,ప్రభాతవార్త;

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై స్రవంతి అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో అమె వాహనాలు తని ఖీ చేశారు.ఈసందర్భంగా అమె మాట్లాడుతూ.వాహనం నడిపే టప్పుడు ఖచ్చి తంగా ఏల్మెంట్ దరించాలన్నారు.మద్యంతాగి వాహనాలు నడిపితే ప్రమాధలు చోటు చేసుకుంటాయన్నారు. వాహనాలు దారులు ఏల్మెంట్ ధరిస్తే ప్రమాధల నుంచి కాపాడుకోవచ్చన్నారు. ఏవరైన విచ్చల విడిగా మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అమె హెచ్చరించారు.అమె వెంట పోలీసు సిబ్బంది, ఉన్నారు.

మొదటి ప్రయత్నంలో ఎస్సై అయిన సురేష్

కోట్‌పల్లి, ఆగస్టు 7,ప్రభాతవార్త :

మొదటి ప్రయత్నంలో తెలంగాణ పోలీస్ ఎస్సై ఫలితాలలో బంట్వారం మండ లానికి చెందిన అగ్గనూర్ నాగప్ప కుమారుడైన సురేష్ మొదటి ప్రయత్నంలోనే బెటాలియన్ సాధించినందుకు మండల వాసులు గ్రామ సర్పంచు లావణ్య శ్రీనివా స్‌లు సురేష్‌కు శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచు లావణ్య శ్రీని వాస్‌లు మాట్లాడుతూ... సురేష్ కష్టానికి దక్కిన ఫలితమని మా గ్రామానికి ఎస్సైగా ఉద్యోగం రావడంతో చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఎంపీటీసీ పద్మ వెంకటేష్, పాండు,మహేష్,టి, నర్సిములు, శంకర్‌యాదవ్, లక్ష్మన్, మల్లయ్య, నాగప్ప, సురేష్, శ్రీకాంత్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తాండూరు టౌన్ ఆగస్టు7,ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని సిఐటీయు నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం తాండూరు మండల కార్యాలయం నుండి గ్రామపంచాయతీ కార్మికులు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.అనంతరం గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిం చి వారి సేవాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పంచాయతీ కార్మికుల నిరసనకు మద్దతు తెలిపి వారి సమస్యలనే వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో తాండూరు సీనియర్ నాయకులు భీమ య్య,మండల అధ్యక్షుడు శాంతమ్మ,వెంకటమ్మ,జిలాని భీమ య్య,రవి,నరసింహులు,కిరణ్ కిష్టప్ప,మండల అధ్యక్షుడు శ్యామప్ప, నరేష్, లక్ష్మీ చందు,పెద్దెముల్ మండల శ్రీనివాస్ బాలమణి పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

దౌల్తాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్తః

మండల పరిధిలోని దేశాయిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, వైస్ ఎంపీపీ మైపాల్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. రూ. 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను చేపట్టినట్లు వారు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు వారు సూచించారు.

తహసీల్దార్‌ను సన్మానించిన ఎంపిపి కొప్పు సుకన్య భాష

యాచారం, ఆగస్టు 7 ప్రభాతవార్త : యాచారం మండల నూతన తహసీల్దార్‌గా భాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌రెడ్డిని సోమవారం ఎంపి పి కొప్పు సుకన్యభాష, వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ మండలంలో రైతుల రెవిన్యూ సమస్యల పరిష్కారానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయలక్ష్మి, తాటిపర్తి సర్పంచ్ దూస రమేష్, నాయకులు నారిమల్ల రమేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌నాయక్

కోట్‌పల్లి, ఆగస్టు 7,ప్రభాతవార్త;

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమ ని కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల మండల పరిధి లోని మద్గుల్‌తాండలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే మన తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది ఏమి చేయలేదన్నారు. ప్రతి పల్లెలో కాంగ్రెస్ ప్రభు త్వం హయంలో చేసిన అభివృద్ధి పనులే తప్ప ఏమి లేదన్నా రు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులుగా రాజునాయక్ ఉపాధ్యక్షులుగా నేరునాయక్, ఎ న్నుకోవడం జరిగిం దని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, రాజిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అనంత్‌రాములు గౌడ్, మధుసుధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాంరెడ్డి, ఖాజాపాష, తది తరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సై స్రవంతికి సన్మానం

కోట్‌పల్లి, ఆగస్టు 7,ప్రభాతవార్త;

నూతనంగా వికారాబాద్ మహిళ పోలీస్ స్టేషన్ నుంచి కోట్‌ప ల్లి పోలీస్ స్టేషన్ బదిలీపై వచ్చిన ఎస్సై స్రవంతిని సోమవారం నాడు పోలీస్‌స్టేషన్‌లో మార్యద పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ కలిసి అమెను శాలువతో సన్మానిం చారు.అయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పం చుల సంఘం అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, రాజిరెడ్డి, బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, దుర్గంచెర్వు పాండు, కాంగ్రెస్ కార్య కర్తలు తదితరులు ఉన్నారు,

నూతన తహసీల్దార్ ఆశాజ్యోతికి సన్మానం

కోట్‌పల్లి, ఆగస్టు 7,ప్రభాతవార్త : నూతనంగా బదిలీపై కోట్‌ప ల్లి మండల కేంద్రనికి వచ్చిన తహశీల్దార్ అశాజ్యోతిని సోమ వారం నాడు కోట్‌పల్లి తహశీల్దార్ కార్యాలయంలో అమెకు శాలువతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ పార్టీ కార్య కర్తలు కలిసి అమెను సన్మానించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.ధరణిలో ఉన్న రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పు డు సమస్యలు పరిష్కరించే దిశగా చూడాలని అయన పేర్కొ న్నారు ఈకార్యక్రమంలో బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, రాంరెడ్డి, దుర్గంచెర్వు పాండు, తదితరులు ఉన్నారు.

ఆపదలో ఆదుకునేదే సిఎం రిలీఫ్ ఫండ్

శంషాబాద్ ఆగస్టు7,ప్రభాతవార్త :

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ చెన్నం అశోక్ పేర్కొన్నా రు.చిన్న గొల్లపల్లి వార్డులో అనారోగ్యంతో భాదపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందిన వారికి మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాజేంద్రనగర్ ఎమ్మె ల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెన్నం అశోక్ సూచించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవతో సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా అనేకమందికి మేలు చేకూరుతున్నదని అన్నా రు.చిన్న గొల్లపల్లికి చెందిన దీపికకు మూడు లక్షల రూపాయలు,ఇందిరాకు 24వేల రూపాయల చెక్కులను అందజేశారు.సామాన్య ప్రజలు సైతం కార్పొరేట్ ఆసు పత్రుల్లో చికిత్స చేయించుకునే పరిస్థితి కల్పించిన ముఖ్యమంత్రి ఎంతో అభినం దనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలోఎంపిపి జయమ్మ శ్రీనివాస్,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చం ద్రారెడ్డి,చిన్న గోల్కొండ సింగిల్ విండో చైర్మన్ దవణాకర్ గౌడ్,హామీదుల్లా నగర్ సర్పంచ్ వి.సతీష్ యాదవ్,కాచారం సర్పంచ్ రామ్ గోపాల్,శంకరాపురం సర్పం చ్ మహేందర్ రెడ్డి,జూకల్ మాజీ సర్పంచ్ పోరెట్టి శ్రీనివాస్ రెడ్డి,మండల బిఆర్ ఎస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు దేవుపల్లి శ్రీనివాస్,నందిగామ రాజశేఖర్ గౌడ్, పాల్గొన్నారు.

కరాటేలో గోల్డ్‌మెడల్ సాధించిన ఎండి గఫూర్

నందిగామ ఆగస్టు7,ప్రభాతవార్త :

నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న ఎండి గఫూర్ కరాటే విన్యాసంతో గోల్డ్‌మెడల్ సాధించాడు.ఇటీవల మహాబూబ్ నగర్ పట్టణం లో జరిగిన కరాటే పోటీలలో కటాస్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరించి గోల్డ్‌మెడల్‌తో పాటు నేషనల్ చాంపీయన్‌షిప్ మొదటి ట్రోపిని కైవాసం చేసుకు న్నట్లు కరాటే మాస్టర్ అజి తెలిపారు.సాదారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన గఫూర్ ఇంతింతై వటుడింతే అన్నట్లు కరాటెలో మెరిసి నందిగామకు పన్నెతెవడం పట్ల నందిగామ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థి ఎండి గఫూర్‌ను సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ఆత్మరక్షణ కోసం కరాటే అవసరమని ,చదువుతో పాటు కరాటే,కుంగ్‌ఫూ వంటి విద్యలు నేర్చుకోవాలని సూచించారు.కేవలం బాలురే కాకుండా బాలికలు సైతం ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని కోరరాఉ.గోల్డ్ మెడల్ సాధించిన ఎండి గఫూర్‌ను సర్పంచ్ అభినందించారు.జాతీయ కరాటే ఛాంపీయన్ షీప్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన ఎండి గఫూర్‌ను జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ప్రత్యేక అభినం దనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెక్కోండ కుమార్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ చించెటి కృష్ణ గౌడ్,పంచాయతీ కార్యదర్శి మల్లీఖార్జున రెడ్డి,బీఆ ర్ఎస్ నాయకులు నెరేళ్ల బాల్ రెడ్డి,తుప్పుడు కిష్టయ్య,ఎండి కరీం,ఈశ్వర్,ఎండి ఖాజ,తుప్పుడు శ్యామయ్య,శివ్వగల్ల రమేష్,జాంగారి రాములు,డ్రైవర్ ఖాజ కుమ్మరి నర్సింలు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం అభినందనీయం

షాద్‌నగర్, ఆగస్టు 7, ప్రభాతవార్త :

ఆపదలో ఉన్న వారికి అత్యవసరంగా రక్తదానం చేయడం అభినందనీయమని షాద్‌నగర్ మహిళా ఎస్సై దేవకి రక్తదానం చేసిన హరీష్, రఘులను అభినందిం చారు. ఇటీవల షాద్‌నగర్‌కు చెందిన ఓ మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం ఉండగా షాద్‌నగర్‌కు చెందిన యువకులు స్పందించి వెంటనే రక్తదానం చేశారు. దీంతో సోమవారం ఎస్సై దేవకి సోమవారం వారిని అభినంది స్తు మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై దేవకి మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి యువకులు ముందుకు రావాలని, రక్తదా నం చేయడం వల్ల మరోకరి ప్రాణదాతలుగా నిలుస్తారని అన్నారు. అదేవిధంగా రక్తదానం చేసిన యువకులను యువసత్తా లక్ష్మన్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో యువసత్తా లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతూన్న నాయకులు

దుబ్బాకలోనే కోర్టు

దుబ్బాక, ఆగస్టు 7, ప్రభాతవార్త: దుబ్బాకలోనే కోర్టు యధావిధిగా కొనసాగుతుందని ప్రముఖ న్యాయవాది రామవరం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక పట్టణంలోని కోర్టు ఆవారణలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జల్లా ఉపాధ్యక్షుడు గుండేల్లి ఎల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్స్, గ్రామా సర్పంచ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దుబ్బాక కోర్టు భవనానికి తాను ఇస్తానన్న రెండు ఎకరాలు వెనక్కి తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ విషయంలో దుబ్బాక ప్రజలు ఇలాంటి అపోహలు నమ

సంగారెడ్డి, సదాశివపేట మండలాల తహసీల్దార్‌ల బాధ్యత స్వీకరణ

సంగారెడ్డి టౌన్, ఆగస్టు 7, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి తహసీల్దార్‌గా ఫరీన్ షేక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైద్రాబాద్‌లోని ఆసీఫ్‌నగర్‌లో తహసీల్దార్‌గా సేవలు అందించిన ఫరీన్ షేక్ ఉన్నతాధికారులు సంగారెడ్డికి బదిలీ చేయగా సోమవారం సంగారెడ్డి రెవిన్యూ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు చేపట్టారు. తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఫరీన్ షేక్‌కు కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి ముబారక్ తెలిపారు.

సదాశివపేటలో..

సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: మండల తహసీల్దార్‌గా కే సరస్వతి సోమవారం బాధ్యలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ తహసీల్దార్‌గా సేవలు అందించిన సరస్వతిని సదాశివపేటకు ఉన్నతాధికారులు బదిలీ చేయగా సోమవారం పట్టణంలోని రెవిన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ మండలంలో రెవిన్యూ సమస్యమలు లేకుండా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా విధుల్లో చేరిన తక్షణమే విఆర్‌ఓ, విఆర్‌ఏలతో ప్రత్యేకగా మావేశం నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వీరేశం, ఆర్ఐలు గణేష్, గంగాధర్, సర్వేయర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన మీ-సేవా నిర్వాహకులు

మనూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త: మండల తహసీల్దార్‌గా మల్లేష్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్లేష్‌కుమార్‌ను మీ-సేవా నిర్వాహకులు ఘనంగా సన్మానంచి తమను తాము పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ తాజుద్దీన్, మీ-సేవా నిర్వాహకులు శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: పట్టణంలోని 12వ వార్డు పాతకేరిలో ఉషాకరిణ్ యూత్ భవనంలో సోమవారం ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు నేతృత్వంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో అవగాహన సదస్సును తహసీల్దార్ సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటరు కార్డులో చిరునామ మార్పు, పుట్టింటి నంచి అత్తారింటికి వచ్చిన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పులిమామిడి రాజు సూచించారు.

జోగిపేట క్లాక్‌టవర్ వద్ద..

జోగిపేట,ఆగస్టు7,ప్రభాతవార్త: ఓటు హక్కు అవశ్యకతను వివరించేందుకుగాను జోగిపేటలో నాలుగు పోలింగ్‌బూత్‌ల పరిధిలోని ఓటర్లకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జోగిపేటలోని 201, 202,193,194 పోలింగ్‌స్టేషన్ల పరిధిలోని ఓటర్లకు క్లాక్‌టవర్, బసవేశ్వర చౌరస్తా వద్ద బిఎల్‌వో రమేష్, విఆర్ఏ వంశీక్రిష్ణ, దప్పు యాదయ్య, క్రిష్ణ ఓటర్లకు అవగాహన కల్పించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఉన్న ప్రాధాన్యతను గుర్తెరికగి అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

సదాశివపేటలో ఘనంగా చేనేత దినోత్సవం

పట్టణంలో చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: పట్టణంలో సోమవారం చేనేత సహకార సంఘం భవనంలో చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. చేనేత సహకారం సంఘం అధ్యక్షులు చింత గోపాల్, బిఆర్ఎస్ యువ నేత చింత సాయినాథ్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గడీల గణేశం, పట్టణ అధ్యక్షులు అంబటి విశ్వనాథం, మాజీ అధ్యక్షులు పాస్కంటి మల్లేశం, సంఘం కార్యవర్గ సభ్యులు చిలువేరి వెంకటేశం, చింత ఆనంద్‌కుమార్, గోనె శంకర్, పోలప్రభు, ఈశ్వర్, మార్కండేయ దేవస్థానం చైర్మన్ చిలువేరి రవికుమార్, అడ్డగడ్డ మనోహర్, మునిపల్లి మనోహర్, మునిపల్లి రామకిష్ణ, గుజ్జరి శంకర్, రుద్రమాణయ్య, చిట్ల నర్సింలు, మధనాల నర్సింలు, న్యాలం ఫణికిష్ణ, కొంగరి ప్రభు, రూమాండ్ల రాజు, బిజ్జరాజు, పండల జగదీశ్వరం, అమృతం స్వామి, చేనేత కార్మికులు గంగ శిద్రాములు, నాడం పండరి, అంబదాస్, చంద్రమౌళి, కర్నాటి కళావతి, రుక్కుబాయి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు చేనేత కార్మికులను సంఘం తరఫున ఘనంగా సన్మానించారు.

మోకిలను మున్సిపాలిటీగా చేయడం తగదు

మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

శంకర్‌పల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కెఎస్ రత్నం

శంకర్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త: మోకిలను చుట్టుపక్కల గ్రామాలతో కలిపి మున్సిపాలిటీగా చేయడం తగదని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. శంకర్‌పల్లిలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. మోకిలను కేంద్రంగా చేసుకుని కొండకల్, శేరిగూడ, దొంతన్‌పల్లి, గోపులారం, ఇరుకుంట తండా, కాకర్ల గుట్ట తండా, పొన్నగుట్ట తండా, మహరాజ్‌పేట్, జన్వాడ, మీర్జాగూడ, మియాఖాన్ గడ్డ, ఇంద్రారెడ్డినగర్ తదితర గ్రామాలను కలుపుతూ మున్సిపాలిటీగా చేయాలన్న ప్రతిపాదన వల్ల పేదలపై ఆర్థిక భారం పడుతుందని అన్నారు. పేదలు ఉపాధి కోల్పోయే అవకాశం ఉంటుందని అన్నారు. మోకిలలో కలుపుతామన్న అన్ని గ్రామాలు దూరంగా ఉన్నందున వాటిని గ్రామాలుగానే పరిగణించాలని కోరారు. గ్రామానికి గ్రామానికి మధ్య దూరం కూడా సుదూరంగా ఉందని అన్నారు. మున్సిపాలిటీ అయితే ఇంటి పన్నులు పెరుగుతాయని, ఇంటి నిర్మాణ ఖర్చులు పెరుగుతాయని అన్నారు. ప్రజల తరఫున అవసరమైతే మంత్రి కెటిఆర్‌ను కలుస్తామని, సమస్యను వివరిస్తామని అన్నారు. ప్రభుత్వం కూడా ప్రజల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండకల్ ఎంపిటిసి బద్దం సురేందర్‌రెడ్డి, మోకిల మాజీ ఎంపిటిసి యాదయ్య, నాయకులు బయన్న, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వినూత్న అనుభవాలను పంచిన దవార్స్

హైదరాబాద్‌లోని మహోన్నత సాంస్కృతిక వారసత్వాన్ని వేడుక చేస్తూ ది వార్స్ స్టేక్యూరియస్ హెచ్‌క్యూ నగరవాసులను ఆకట్టుకుంది. ఆసక్తికరమైన భాగస్వామ్యం,చిరస్మరణీయమైన పదర్శనలతో శిల్పాహిల్స్‌లోని గ్యాలరీలో జరిగిన కార్యక్రమం నగర వాసులకు వినూత్న అనుభవాలను అందించింది. లీనమయ్యే సంగీతం, మహోన్నత నృత్యం మరియు ప్రయోగాత్మక వర్క్‌షాప్‌తో ఈ ఆధునిక మరియు సాంప్రదాయ కళాత్మక వ్యక్తికరణల యొక్క మహోన్నత కలయికను చూస్తారు. సంగీత పరిశ్రమలో అనుభవజ్ఞుడు ఎలక్ట్రానిక్ సంగీత నిర్మాత మూర్తోవిక్ వురఫ్ శ్రీరామ మూర్తి 18 సంవత్సరాలుగా సంగీతాన్ని చేస్తున్నారు.

ఉద్యమ కెరటం గద్దర్‌కు నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

గద్దర్‌కు నివాళులు అర్పిస్తున్న తీన్మార్ మల్లన్న టీం

తెలంగాణ సాధనలో గద్దర్‌ది కీలకపాత్ర

సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: ఉద్యమ కెరటం, ప్రజా గాయకుడు గద్దర్ (గుమ్మడి విఠల్) మృతి తీరని లోటన మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు విచారం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సంతాప సభను ఏర్పాటు చేసి గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ పేదల కోసం ఆహర్నిషలు కృషి చేసిన గద్దర్ సేవలను కొనియాడారు. తెలంగాణ సాధన ఉద్యమంలో కెరటంగా పని చేశారని, తన పాటలతో ప్రజలను చైతన్య వంతులను చేయడంతో గద్దర్ కృతార్థులయ్యారని కొనియాడారు. గద్దర్ మృతి తెలంగాణకు తీరిన లోటన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తులజయ్య, ఎస్ ఏకానంద్ నర్సింలు, శివశంకర్, రమేష్, ప్రభు, ప్రకాష్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

పాలకుల ఒంటెద్ద పోకలను ప్రశ్నించే స్వరం మూగబోయిందని, తెలంగాణ సాధనకు కాలికి గజ్జె కట్టి ప్రజలను తన పాటలతో ఉత్తేజు లను చేసిన ప్రజా కవి, గాయకులు గద్దర్ (గుమ్మడి విఠల్) మృతి భారత దేశానికి తీరని లోటని ఉమ్మడి మెదక్ జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మాజీ ఉపాధ్యక్షులు నవ య రాచిరెడ్డి విచారం వ్యక్తం చేశారు. దివికేగిన గద్దను తెలంగాణ ప్రజల గుండెల్లో కలకాలం మిగిలిపోతారన్నా రు. గద్దర్‌తో తనకు ఉన్న అనుభంధాన్ని గుర్తు చేసుకు న్నారు.

గద్దర్‌కు నివాళులు అర్పించిన తీన్మార్ మల్లన్న టీం

మునిపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త: ప్రజా విప్లవ కారుడు గద్దర్‌కు (గుమ్మడి విఠల్) తీన్మార్ మల్లన్న టీం సభ్యులు సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలోని కంకోల్ గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దర్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సాధనలో గద్దర్ పాడిన పాటలకు ప్రజలు చైతన్యవంతులయ్యారన్నారు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటి సభ్యులు రమేష్ యాదవ్, మొగులు నాగేష్, నరసింహ, అశోక్, శ్రీనివాస్, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కమలం చెంతకు 'మంజులక్క'..!

రెండు మూడు రోజుల్లో మంజులక్కకు హస్తిన నుండి పిలుపు -సామాజిక సేవకురాలిని గుర్తించిన కమలం

ఇటీవల నియోజకవర్గ యువతతో ఒక్క బైక్ ర్యాలీలో పాల్గొన్న మంజూలరెడ్డి (ఫోటో)

హుస్నాబాద్,ఆగస్టు7,ప్రభాతవార్త

సామాజిక సేవకురాలిగా పేరు ప్రతిష్టను గడించిన కర్ణకంటి మంజులారెడ్డికి దేశ రాజధాని ఢిల్లీ నుండి పిలుపు అందినట్లు విశ్వసనీయంగా అందిన సమా చారం మేరకు తెలిసింది. ఈ మేరకు రెండు మూడు రోజుల్లో అందిన పిలుపు మేరకు ఢిల్లీకి వెళ్ళి కమలం కండువాను కప్పుకోనున్నట్లు సమాచారం. గత నాలుగు దశాబ్దాల కాలంనాటి నుండి సామాజిక పేవలో కర్ణకం టి మంజులారెడ్డి నిమగ్నమయి పేద బడుగుబలహీ నవర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ సేవలందిస్తు న్నారు. సామాజిక కాయ్యక్రమాలతో పాటు విద్య,యువ తకు క్రీడల్లోనూ రాణించేలా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇదే కాకుండా మహిళాలోకాన్ని ఒకతాటిపైకి తెచ్చి పలు మహిళా కార్యక్రమాల్లో వారిని నిమగ్నం చేసేలా పురికొల్పి చేయూతనిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయజనతాపార్టీకి వస్తున్న ఆదరణను చూసిన మంజులక్క ఒక దశలో ఎనాడో బిజెపిలో చేరాలని భావించినా కొంతమంది బిజెపి స్థానిక క్యాడర్ సహకరించకపోవడంతో గమ్మున ఊరు కున్నారు. దాంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఒకింత ప్రభావితం చేస్తున్న ఈటెల రాజేందర్ మనిషిగా చెప్పు కుంటున్న వ్యక్తి బిజెపిలో ఉంటు ఓదార్పుయాత్రలు చేస్తూ మంజులక్కకు పోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తుడటంతో పరిస్థితులను బట్టి అడుగులు వేసారు.

ఈ నేపథ్యం లో బిజెపి ఈటెల మనిషిగా చెప్పుకుంటున్న వ్యక్తి ఒక్క బియ్యం సంచులు ఇస్తూ ఓదార్పుయాత్రలకు పరిమితం కావడం మంజులక్క సాంఘిక సేవా కార్యక్రమాల్లో దూసుకుపోవడం మంజు లక్క పట్ల బిజెపి అధిష్టానం కన్నుపెట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యం లో సామాజిక సేవకురాలు మంజులక్క ఓ మారు బిజె పి అధిష్టానాన్ని కలిసివచ్చినట్లు సమాచారం. తనకు పార్టీలోకి వస్తే సముచితమైన స్థానంతో పాటు శాసన సభకు రంగంలో నిలిచేలా అవకాశం కల్పించాలని అమిత్‌షా దృష్టికి రాగా శ్రద్ధగా అమిత్‌షా ఆలకం చినట్లు సమాచారం.

ఈ మేరకు అమి త్‌షా మంజులక్క విషయంపై హుస్నాబాద్ నియోజ కవర్గంలో ఆరా తీసి ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ విషయంపై చాలాసార్లు ఢిల్లీ అధిస్థానం సర్వే నిర్వహించి ఒక నిర్ణయానికి వచ్చి మంజు లక్కను పిలిచేందుకు సన్నద్ధమైనట్లు అందిన సమా చారం మేరకు తెలిసింది.

గిరిజన తండాల వ్యవసాయక్షేత్రాల్లో కర్రలు కరెంట్ స్థంభాలుగా మారిన వైనం

కర్రలే కరెంట్ స్థంభాలు..!

అక్కన్నపేట,ఆగస్టు7,ప్రభాతవార్త : ఆర్థికంగా ఎంతో ఎత్తుకు ఎదిగిన తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్‌శాఖకు మాత్రం ఆర్థికలోటుతోనే ఇంకా తల్లడిల్లుతోంది. వారికి విద్యుత్‌స్థంభాలు అందుబాటులో లేక కర్రలను ఊతమిచ్చేలా చేసుకుంటూ అక్కడి తండగిరిజన రైతులకు భూమిలో కర్రలను పాతుతూ లూజ్‌లైన్‌లను బగిస్తుండటంతో అటువైపు వెళ్ళాల్సిన వాహనదారులకు ఇబ్బందిగా మారుతోంది. లూజ్‌లైన్‌ల సరిపెట్టేందుకు విద్యుతశాఖ అధికారులకు కరెంట్‌పోల్స్ దొరకడంలేదా అని గిరిజనం ప్రశ్నిస్తున్నారు. ఈ కర్రలు మైసమ్మవాగుతండ పరిధిలోని బోదరవాగుతండకు వెళ్ళే దారిలో ప్రత్యక్షపమవుతున్నాయి. ఈ విషయంపై విద్యుత్‌శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి తాత్కాలికంగా కాకుండా శాశ్వత పరిష్కారాన్ని చూపే దిశగా అడుగులు వేయాలని గిరిజనులు వేడుకుంటున్నారు.

రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న మంత్రి హరీష్‌రావు

బిజెపి మాజీ రాష్ట్ర నేత జంగం గోపి

విలేఖరులతో మాట్లాడుతున్న బిజెపి మాజీ నేత జంగం గోపి

జహీరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: జహీరాబాద్ బిఆర్ఎస్ నేతల అమాయకత్వాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆసరాగా చేసుకుని నియోజకవర్గం లోని అన్ని విషయాల్లో ఆదిపత్యాన్ని చాలాయిస్తూ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని బిజెపి మాజీ రాష్ట్ర నాయకులు జంగం గోపి విమర్శించారు. సోమ వారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జంగం గోపి మాట్లాడుతూ స్థానిక పరిశ్రమల్లో సిద్దిపేట వాసులకు ఉద్యోగాలు ఇప్పించుకుంటున్నారని మండిపడ్డారు. స్థానిక నిరుద్యోగులను వారి కింద కాం ట్రాక్టు కార్మికులుగా పనిచేసేలా కుట్రలు పన్నుతున్నారన్నారు. జహీరాబాద్ శాసన సభ ఎస్సీలకు రిజర్వు అయినా వారి ప్రమేయం లేకుండానే మంత్రి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. ఎన్నికల సమయాల్లో పంట రుణాల మాఫీ, దళిత బంధు, రైతు బంధు పథకాలను అమలు చేస్తూ ప్రజలను బిఆర్ఎస్ వంచన చేస్తోందని దుయ్యబట్టారు. దళిత బందు కేవలం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అనుచరులకు మాత్రమే మంజూరు చేస్తున్నారని, అర్హులైన పేద దళితులకు అన్యాయం జరుగుతున్నా అధికారులకు కనువిప్పు కల్గకపోవడం విస్మయాన్ని కల్గొస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

-జడ్పిచైర్‌పర్సన్ అనితాహరినాథ్ రెడ్డి

కందుకూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త: గ్లోబల్ వార్మింగ్‌ను కాపాడుకోవడం ద్వారానే ప్రాణికోటి మనుగడ సాఫీగా సాగుతుందని దానికోసం ప్రభుత్వాలు చేపడుతున్న క్యాక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని జెడ్పి చేర్పర్సన్ డా తీగల అనితాహరినాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాదించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధినేత రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ అధికారం చేపట్టిన నాటినుండి దీర్గకాలిక ప్రయోజనా లను దృష్టిలో పెట్టుకుని కార్యాచరన రూపొందించుకుని పనిచేయడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకై తొలుత మిషన్ కాకతీయ ద్వారా భూగర్భజలాల అభికి చెర్వులను కుంటలను పురబివృద్ధి చేయడం వర్షం నీటిని అదిమిపట్టుకొవడం జరిగిందన్నారు. హరితహరం కార్యక్రమం ద్వారా అంతరిస్తున్న వృక్ష సంపదను పెంపొందించడం జరుగుతుందన్నారు. ప్రాణికోటి మనుగడలో గాలిచ నీరు ప్రధానమైనవని పంచభూతాలలో ఈ రెండు ప్రత్యేక మైనవన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలో ప్రజలు బాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే అదర్వంగా నిలుస్తుందన్నారు. జిల్లా లో జెడ్పి నిదులు రూ 100 కోట్ల రూపాలయతో గ్రామీణాభివృద్ధికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి సాదిస్తేనే రాష్ట్రం దేశం అభివృద్ధి చేందుతుందని ప్రధానంగా పారిశుద్యం, తాగునీరు, వంటి కార్యక్రమాలను ప్రాదాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర అభవృద్ధికోసం పనిచేస్తున్న కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉన్నారని దానిద్వారానే ఇదిసాద్య మైందని పేర్కొన్నారు. తెలంగాణలో మల్లి కేసిఆర్ నాయకత్వం లోని ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

కంగ్టిలో పోరు యాత్రకు ర్యాలిని జెండా ఊపి ప్రారంభిస్తున్న దృశ్యం

సంక్షేమ వసతి గృహాల్లో పోరు యాత్ర

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు రాహుల్

కంగ్టి, ఆగస్టు 7, ప్రభాతవార్త: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం వసతి గృహాల్లో పోరుయాత్ర కార్యక్రమాని మండల కేంద్రమైన కంగ్టిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్రను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు సతీస్, మండల అధ్యక్షులు రాహుల్‌లు మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులు సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మెనూను అమలు చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థి సంఘం నాయకులను నల్లవాగు గురుకులలోకి రానివ్వకపోవడాన్ని ఇందుకు ఉదహరించారు. గురుకులం ప్రిన్సిపాల్‌పై అనేక అవనీతి ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. అవినీతిని ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్‌పై ఆర్‌డిఓ మెతక వైఖరి ప్రదర్శించడం సరికాదని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్‌పై వెంటనే చర్యలు తీసుకోకుంటే ఆర్‌డిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నతీష్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాస్, శ్రీరాం, కంగ్ట మండల అధ్యక్ష, కార్యదర్శులు పవన్, శ్రీకాంత్, నాయకులు ప్రశాంత్, జాన్‌సన్, నవీన్, సుమంత్, శివకుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై సామాగ్రి అందించాలి

విలేఖరులతో మాట్లాడుతున్న తెలంగాణ మంజీరా రైతు సమాఖ్య నాయకులు

సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త: రైతులకు వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం సబ్సిడీపై అందించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ మంజీర రైతు సమఖ్య రాష్ట్ర అధ్యక్షులు టి పృథ్వీరాజ్ అన్నారు. సోమవారం పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పంటల సాగుకు అవసరమైన ట్రాక్టర్లు, తైవాన్ పంపులు, నాగలి తదితర పరికరాలను సబ్సిడీపై అందిస్తే రైతులు ప్రయోజనం పొందు తారన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి రైతులకు ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తివేయడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడకతప్పడం లేదని విచారం వ్యక్తం చేశారు. రైతుల భూముల ధరలు పెరిగినందున బ్యాంకులు పంట రుణాలను ఎకరానికి 1 లక్ష రూపాయలను పంట రుణాలుగా అందించాలని డిమాండ్ చేశారు. రైతు బంధు చాలామంది రైతులకు అందడం లేదని, వ్యవసాయ అధికారులు తగు చర్యలు తీసుకుని రైతులందరికి రైతు బంధు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు జగదీశ్వర్, శేఖర్, సంగిశెట్టి, పి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవలో మందిపల్ యువకులు

చౌడపూర్ ఆగస్టు7,ప్రభాతవార్త : స్వచ్ఛంద సేవలో ముందుకు సాగుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మందిపాల్ వి ఫర్ యూ యూత్ సభ్యులు సంటి అజయ్,సింగరమోని శ్రీకాంత్,ప్రేమ్ కుమార్ గౌడ్, కల్లేతి మదన్ కుమార్,ములుగు జిల్లాలో నిత్యావసర సరుకుల పంపిణీలో పాల్గొన్నారు.భారీ వర్షాలకు నష్టపోయిన పస్ర,మేడారం,నార్లపూర్,గ్రామాలలో హెచ్ఎం టీవి మరియు ప్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు,దుస్తులు పంపిణీ చేసి ఆదర్శంగా నిలించారు. అంతకు ముందు కూడా మండల పరిధిలోని మందిపాల్ గ్రామా నికి చెందిన యువకులు కరోనా సమయంలోనూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల నుంచి మెప్పును పొందారు.

యంత్రంలో ఎరువులు వేసే పద్ధతిని రైతులకు చూపిస్తున్న దృశ్యం

యంత్రాలతో ఎరువులు వేస్తే ఖర్చు తగ్గుతుంది

ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త సరిత

జోగిపేట,ఆగస్టు7,ప్రభాతవార్త: యంత్రాలతో ఎరువులు వేయడంవల్ల రైతులకు అయ్యే ఖర్చు చాలామట్టుకు తుగ్గుతుందని సంగుపేట ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త సరిత రైతులకు సూచించారు. సోమవారంనాడు కన్‌సాన్‌పల్లి గ్రామంలో రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎరువులు వేసే పరికరం గురించి రైతులకు వివరించారు. దీని ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియచేశారు. ఈ యంత్రం ద్వారా మొక్కకి తగిన మోతాదులో ఎరువు అందటంతోపాటుగా మొక్కకు తొందరగా అందుతుందన్నారు. కూలీల ఖర్చు తగ్గుతుందని తెలిపారు. దీనిని కంది వ్యవసాయ కళాశాల వారు రూపొందించారని వారు పేర్కొన్నారు. గ్రామ సర్పంచు యాదాగౌడ్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, కన్‌సానపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం

మహిళాలకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ నాగమణి

అల్లాదుర్గం, ఆగస్టు7,ప్రభాతవార్త: బిడ్డపుట్టిన గంటలోపే తల్లిపాలు బిడ్డకు పట్టడంతో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా అధిగమించవచ్చని అల్లాదుర్గం సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. మండలకేంద్రమైన అల్లాదుర్గం వేంకటేశ్వర ఆలయంలో తల్లిపాల వారోత్సవాల సమావేశాన్ని నిర్వహించారు. మిషన్ శక్తి మహిళ సాధికారత కేంద్రం అధికారులు మహిళలు బాలింతలకు లైంగిక వేధింపుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శక్తి కేంద్రం మెదక్ కోఆర్డినేటర్ కవిత, అల్లాదుర్గం సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ, టీచర్లులు, బాలింతలు పాల్గొన్నారు.

ఝరాసంగంలో ...

ఝరాసంగంలో తల్లిపాల వారోత్సవాలను జరుపుకుంటున్న దృశ్యం

ఝరాసంగం, ఆగస్టు 7, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలోని అంగన్‌వాడి కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి బాధ్యులు కార్యక్రమానికి హాజరైన గర్భిణీలకు, బాలింతలకు పలు సూచనలు చేశారు. బిడ్డ పుట్టగానే విధిగా తల్లిపాలను పట్టించాలన్నారు. బిడ్డ 6 మాసాలు ఎదిగే వరకు విధిగా తల్లిపాలను తాగించాలని, ఆరు మాసాల తరువాత తల్లిపాలతో పాటు ప్రత్యామ్నాయ ఆహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్స్, అంగర్‌వాడి టీచర్లు సమర్థ, సుగుణ, నాగమణి, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

కడ్తాల్ అభివృద్ధ